## పులిగుట్టను పరిశీలించిన అధికారులు

గ్రామస్తుల నుంచి వివరాలుసే కరిస్తున్నఅధి కారులు

కొత్తకోట, మార్చి 26: మండలంలోని అమడబాకుల గ్రామం సర్వే నెంబర్ 20లో గల పులిగుట్ట మైనింగ్ స్థలాన్ని మంగళవారం మైనింగ్ ఏడీ గోవింద రాజు, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రావు, సర్వేయర్, ఎస్సై మంజునాథ్‌రెడ్డి పరిశీలించారు. సర్వే నెంబర్ 20లో 32 ఎకరాల్లోని మైనింగ్ స్థలంలో కొంత కాలంగా సంబంధిత గుత్తేదారు వెంకటేశ్వర్‌రావు మట్టిని తవ్వుతుండగా గతేడాది గ్రామస్తులు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అడ్డుకున్నారు. దీంతో కాంట్రాక్టర్ హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో హైకోర్టు ఆదేశం మేరకు అధికారులు మైనింగ్ స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులతో చర్చించారు. పులిగుట్టకు ఆనుకుని ఏనుకుంట రిజర్వాయర్ ఉందని దీనిద్వారా శ్రీరంగాపూర్ వరకు 5వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులకు వివరించారు. మైనింగ్ పక్కన విద్యుత్ సబ్ స్టేషన్, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల, శివాలయం ఉందని దీంతోపాటు కాపరులు గుట్టపైకి మేత కోసం గొర్రెలను తీసుకెళ్తుంటారన్నారు. మైనింగ్ వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా వీటికి ప్రమాదం వాటిల్లుతుందని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నివేదికను కోర్టుకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సత్యారెడ్డి, బుచ్చన్న, సురేంద్రాచారి, రాముయాదవ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

• రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

గద్వాల అర్బన్, మార్చి 26 : 2023–24 యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె మంగళవారం హైదరాబాద్ నుంచి వరి కొనుగోలు, వేసవిలో తాగునీటి ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, వెంకటేశ్వర్లు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాసంగి ధాన్యం కొనుగోలు, సీఎంఆర్ డెలివరీ, తాగునీటి ఎద్దడి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను అధికారులు మాత్రమే ప్రారంభించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కోతల కనుగుణంగా మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ యాంత్రాలు, ఏర్పాటు చేయాలని,ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం పాటించాలన్నారు.ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్‌మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ 2023–24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ భారత ఆహార సంస్థకు సకాలంలో అందజేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షించాలని అధికారులను అదేశించారు. సమావేశంలో అధికారులు రేవతి, నర్సింగరావు, శంకర్ సింగ్, విమల, ప్రసాద్ రావు, గోవింద్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నద్ధం**

వనపర్తి, మార్చి 26: యాసంగి సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతకుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 10 తేదీ లోపు యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని వసతులతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ల జాబితా సమర్పించాలని, ఏలారీ ఏ మిల్లుకు కేటాయిస్తున్నమో ముందే ప్రణాళిక చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు ప్రభుత్వ ఉద్యోగులై ఉండాలని సూచించారు. అదే విధంగా తాగునీటి సరఫరా పై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రెడ్డి, సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 26: జిల్లా కేంద్రంలోని చయాబా మసీదులో మంగళవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఇమామ్‌లను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ రహీం, చీర్ల చందర్, సతీశ్‌కుమార్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

• ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ

గద్వాలటౌన్, మార్చి 26: జిల్లాలో టీబీ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ అన్నారు. టీబీ డేను పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శాఖ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టీబీ ప్రాణంతాక వ్యాధి కాదన్నారు. ముందస్తు నివారణ చర్యలతో పూర్తిగా అరికట్టవచ్చన్నారు. వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం టీబీ వ్యాధి నివారణకు కృషి చేసిన ఆశ కార్యకర్తలకు, ప్రోగ్రాం అధికారులకు, నోడల్ అధికారులకు, ఏఎన్‌ఎంలకు ప్రశంసా పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో, టీబీ ప్రోగ్రాం అధికారి సిద్ధప్ప, వైద్యులు స్రవంతి, రాజు, శ్రీధర్, అలంపూర్ దవాఖాన సూపరింటెండెంట్ సయ్యద్‌భాషా, టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాతూరు పీహెచ్‌సీ సిబ్బందికి ప్రశంసలు

ప్రశంసా పత్రాలుఅం దుకుంటున్నపీ హెచ్‌సీసి బ్బంది

అలంపూర్, మార్చి 26: టీబీ నివారణలో భాగంగా పీహెచ్‌సీ పరిధిలో మండలంలోని ఆయా గ్రామాల్లో విశేష సేవలందించినందుకు జిల్లా అధికారుల నుంచి పీహెచ్‌సీ సిబ్బంది ప్రశంసలు అందుకున్నారు. విశేష సేవలందించిన సిబ్బందికి మండల వైద్యాధికారిణి ప్రసూనారాణి మంగళవారం ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో మండల పర్యవేక్షకురాలు అక్కమ్మ, ఏఎన్‌ఎం సువర్ణ కుమారి, ఆశ కార్యకర్త శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# మొదటి దశ ర్యాండమైజేషన్ విజయవంతం

• పోస్టల్,హోం ఓటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి
• వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ర్యాండమైజేషన్‌ప్రక్రియలో పాల్గొన్న జోగుళాంబ గద్వాలకలె క్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్న వనపర్తికలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, మార్చి 26:పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పీవో, ఏపీవోల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్ సంబంధిత అధికారులతో కలిసి పోలింగ్ సిబ్బంది, పీవో, ఏపీవోల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 556 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారితో పాటు ఇద్దరు ఓపీవోలను కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 45 శాతం అదనపు సిబ్బందితో కలుపుకొని 745 మంది ప్రిసైడింగ్,786 మంది సహాయ అధికారులతో పాటు 1,702 మంది ఓపీవోలను ఎన్నికల నిర్వహనకు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. అదనంగా 148 మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. ఏప్రిల్ 1 నుంచి 4వ తేదీ వరకు పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించేందకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పోస్టల్, హోం ఓటింగ్‌ను పక్కాగా నిర్వహించాలి**

పోస్టల్,హోం ఓటింగ్ ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 85 ఏండ్లు పూర్తైన ఓటర్లు, దివ్యాంగులకు హోం ఓటింగ్ తోపాటు పోలింగ్ సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేందుకు మ్యాన్ పవర్ మెనేజ్‌మెంట్ నోడల్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. హోం ఓటింగ్ ఎవరికి ఇవ్వాలి, పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుందన్న దానిపై అధికారులకు స్పష్టమైన అవగాహన కల్గిండాలన్నారు. హోం ఓటింగ్‌కు సంబంధిత ఓటర్లు ఫారం 12 డీ ఇవ్వాలన్నారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే వారిని గుర్తించి ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటు వేయించాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది, ఈప్రక్రియలో పాల్గొనే డ్రైవర్లు, కండక్టర్లు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సర్వీస్ ఓటర్లుకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా,ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సారి ప్రతి పోస్టల్ ఓటు చెల్లేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లుకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రతి ఓటు వేయించేలా ఓటర్లుకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ అధికారి సురేశ్, తాసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మొదటి దశ ర్యాండమైజేషన్

• గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 26: త్వరలో జరగబోవు లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వహించే పీవో, ఏపీవో, ఓపీవోలకు కేటాయింపునకు సంబంధించి మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సంతోష్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు ఆన్‌లైన్‌లో మొదటి దశ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ అధికారులను కేటాయించామన్నారు. మొదటి దశ ర్యాం డమైజేషన్ తదుపరి ప్రక్రియలో ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా ఏప్రిల్ 15,16వ తేదీల్లో పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఎన్నికల అధికారి నరేశ్, సీపీవో లక్ష్మణ్, ఈడీఎం శివ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాలపరి శీలన

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 26 : ఎర్రవల్లి, ఇటిక్యాల మండలంలోని పదోతరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. పదోపటాలం, కొండేరు జెడ్పీహెచ్‌ఎస్‌లలో నిర్వహిస్తున్న పరీక్షలను అదనపు కలెక్టర్ వెంటేశ్వర్లు, ఎగ్జామినర్ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగలేదు. పదోపటాలం, ఇటిక్యాల పాఠశాలల్లో ఒక్కొక్కరు గైర్హాజర య్యారని ఎంఈవో రాజు తెలిపారు.

**పరీక్షా కేంద్రం తనిఖీ**

ఉండవెల్లి, మార్చి 26: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ రాజు మంగళవారం తనిఖీ చేశారు. పరీక్షకు 419మందికిగానూ 418మంది హాజరైనట్లు అధికారులు పేర్కొన్నారు.

**ప్రశాంతంగా ‘పది’ పరీక్షలు**

అయిజ, మార్చి 26: మండలంలోని ఉత్తనూర్‌లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మంగళవారం ఆరు పరీక్షా కేంద్రాల్లో ఫిజిక్స్ పరీక్ష నిర్వహించారు. 986 మంది విద్యార్థులకుగానూ 11 గైర్హాజరు కాగా, 975 మంది హాజరైనట్లు ఎంఈవో నర్సింహులు తెలిపారు.

పరీక్షా కేంద్రం సిబ్బందితో మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్‌వెం కటేశ్వర్లు

ఉండవెల్లి పరీక్షా కేంద్రం వద్ద స్క్వాడ్ బృందం

## నిందితులకు శిక్ష పడేలా చూడాలి

• గద్వాల ఎస్పీ రితి రాజ్

గద్వాల అర్బన్, మార్చి 26 : నమోదైన ప్రతి కేసుల్లో ఎస్‌వోపీ ప్రకారం పకడ్బందీగా విచారణ చేపట్టి,అందుకు అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికను ఉపయోగించి చార్జిషీట్ ఫైల్ చేసి నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని ఎస్పీ రితి రాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమె జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులతో పాటు పాత కేసులపై ఆరా తీశారు. ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాంతాల్లో నిఘా ఉంచాలని, డబ్బు, మద్యం అక్రమ రవాణాపై దృష్టి సారించాలని సూచించారు.అలాగే పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, జిల్లా వ్యాప్తంగా పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అధికారులకు అదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ గుణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

• వనపర్తి ఎస్పీ రక్షితా కే మూర్తి

వనపర్తి టౌన్, మార్చి 26: రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రక్షితా కే మూర్తి అన్నారు. మంగళవారం నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలంతా ఓటుహక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించేవిధంగా పనిచేయాలన్నారు. గంజాయి, క్రికెట్ బెట్టింగ్‌లు, అక్రమ రవాణా, జూదం, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదన్నారు. ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీలు పాల్గొన్నారు.

# వైభవంగారంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

• స్వామి దర్శనానికి తరలొస్తున్న భక్తులు
• కిటకిటలాడుతున్న జాతర మైదానం

శ్రీరంగాపురం జాతరలో భక్తుల సందడి

పెబ్బేరు, మార్చి 26: శ్రీరంగాపురం రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శించుకుంటున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులు జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో చిన్నారులకు ఆట వస్తువులు, తినుబండారాలు కొనుగోలు చేస్తూ సందడిగా గడుపుతున్నారు. జాతర వచ్చేనెల 9వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# వనపర్తి రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి

• బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్

వనపర్తి, మార్చి 26: వనపర్తి రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్‌లో మంగళవారం అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ రాములు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టీ.ఆచారితో కలిసి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల మాటున 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఒక్క హామీ నెరవేర్చలేదనిన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతి రాజ్యమేలడంతో పాటు హైదరాబాద్‌లో మళ్లీ అరాచకం మొదలవుతుందన్నారు. బంజారా కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఒక వర్గం వారు దాడి చేయడం కాంగ్రెస్ సంస్కృతిని గుర్తు చేస్తుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగినబుద్ధి చెప్పాలన్నారు. ప్రస్తుత ఎంపీ రాములు 30 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో ఎక్కడ మచ్చలేని నాయకుడిగా ఉన్నాడని ఆయన వారసుడిగా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్థానికుడుని తానొక్కడినేనన్నారు. తనను గెలిపిస్తే ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో జాతీయ రహదారి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలను మేరుగుపర్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకుడు మంగ్యానాయక్, గద్వాల జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లెని సుధాకర్‌రావు, నాయకులు జక్కర ఘునందన్‌రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, జ్యోతి, రామన్‌గౌడ్, మాధవ్‌రెడ్డి, పెద్దిరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కొత్తకోట, మార్చి 26: పార్లమెంట్ ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాంబాబు అన్నారు. మంగళవారం కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం రూ.50 వేలకు మించి నగదు, వెండి, బంగారం ఆభరణాలు వెంట తీసుకెళ్లరాదన్నారు. వస్తు రూపేణ బహుమతులు పంచితే ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవన్నారు. గ్రామాలకు అక్రమంగా మద్యం తరలించినా ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకులతో పాటు ఇతర సంస్థలపై నిఘా ఉంటుందని, ఆలయాలు, మసీదులు, చర్చిల వద్ద ప్రచారం నిర్వహించరాదన్నారు.

## మేళ్ల చెర్వువాసికి డాక్టరేట్

గద్వాల రూరల్, మార్చి 26: మండలంలోని మేళ్ల చెర్వుకు చెందిన సుధారాణికి జన్యుశాస్త్ర విభాగంలో చేసిన పరిశోధనలకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. సుధారాణి జన్యుశాస్త్ర విభాగంలో క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్సాట్ ఫర్ యాంటీ ఎపిలెప్టిక్ యాక్టివిటీ ఆఫ్ అకాలిఫా ఇండికా అంశంపై పరిశోధనలు చేసి ఔషధ మొక్కల ప్రాముఖ్యత, మూర్ఛ వ్యాధిని తగ్గించడంలో వాటి ప్రాధాన్యతలపై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ అందుకున్నారు.

## నేటి నుంచి పండ్ల తోటలు, కూరగాయల సాగుపై శిక్షణ

గోపాల్‌పేట, మార్చి 26 : వ్యవసాయ రంగంలో స్థిరపడాలనుకునే నిరుద్యోగ యువతకు కృషి విజ్ఞాన కేంద్రం (కేవికే) మదనాపురంలో పండ్లు, పూల తోటలు, నర్సరీ (నారు,మొక్కల పెంపకం) యాజమాన్య పద్ధతులపై బుధవారం నుంచి 6 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉద్యానవన నిపుణుడు కె. సురేశ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. రైతుల సౌకర్యార్థం రోజు విడిచి రోజు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల రైతులు, నిరుద్యోగ యువకులు బుధవారం ఉదయం 10 గంటలకు మదనాపురంలోని కృషి విజ్ఞాన కేంద్రానికి రావాలని పేర్కొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మార్చి 26: ఎస్సీ నిరుద్యోగ యువతకు ఈ నెల 28వ తేదీ నుంచి 3 నెలల పాటు ఇవ్వనున్న గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎ.నుశిత మంగళవారం ప్రకటనలో తెలిపారు. 18 బ్యాక్‌లాగ్ అడ్మిషన్ల భర్తీకి ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ని ప్రభుత్వ బాలికల (ఉర్దూ మీడియం) జూనియర్ కళాశాలలో 28వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 6300351563 నెంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

## కుక్కల దాడిలో ఎనిమిది గొర్రెలు మృతి

అమరచింత, మార్చి 26: గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో ఎనిమిది గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని చంద్రనాయక్ తండా శివారులో మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం అమరచింతకు చెందిన రవి తన గొర్రెల మందను మేత కోసం చంద్రనాయక్ తండా శివారులోని వ్యవసాయ పొలాలకు తీసు కెళ్లాడు. మధ్యాహ్నం గొర్రెల మందను వలలో నిలిపి భోజనం చేసేందుకు వెళ్లగా మందపై ఊరకుక్కలు దాడి చేశాయి. దీంతో ఎనిమిది గొర్రెలు మృతి చెందాయన్నారు. గొర్రెల విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపాడు.

## లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

వనపర్తి టౌన్, మార్చి 26: జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి క్షీరాభిషేకం, కుంకుమ, పుష్పార్చన, సాయంత్రం పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులు, వికాస తరంగిణి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వామి,అమ్మవార్లకు పల్లకీసేవని ర్వహిస్తున్న భక్తులు

## ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి

అయిజ, మార్చి 26: పట్టణ ప్రజలు ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సత్యబాబు సూచించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఆస్తిపన్ను వసూళ్లను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. రెవెన్యూ, బిల్ కలెక్టర్లు ఇంటింటికీ వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల చివరిలోగా వందశాతం పన్నులు వసూలు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఆస్తిపన్ను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు

వడ్డేపల్లి, మార్చి 26: మండలంలోని తిమ్మాజిపల్లెలో పశువైద్యాధికారి పుష్పలత ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలోని 36 మంది రైతులకు చెందిన 218 పశువులకు టీకాలను వేశారు. ప్రతి గ్రామంలో రైతులు తమ పశువులుకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వీఎల్‌వో వరప్రసాద్, ఓఎస్ రవికిరణ్, వెంకటమ్మ, కృష్ణనాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధునికసా గు పద్ధతులపైఅవ గాహన

మల్దకల్, మార్చి 26 : మండల వ్యవసాయశాఖ అధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఏవో గోవిందనాయక్, ఏడీఏ సంగీతలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తలు శాస్త్రవేత్తలు గోవర్ధన్, రామగోపాల శర్మ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంటల సాగులో డ్రోన్ల వినియోగం, పంటలను ఆశించే చీడపీడలు, వాటి నివారణ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు ఎంతో లాభం ఉంటుందని, చాలా వరకు వృథా ఖర్చులు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నఅధి కారులు,రై తులు